పార్టీ అధికారంలో ఉన్నా.. లేకున్నా

ఆదే పయనం

నమ్ముకున్న సిద్ధాంతాలకోసం

పార్టీ వీడని పాషా



ప్రజా కలం ప్రత్యేకం..

కార్యకర్త నుంచి పట్టణ అధ్యక్షుడి వరకు

పోరాటాలు.. అరెస్టులు.. దీక్షలు.. అయినా వెనుకడుగు లేదు

ఎట్టకేలకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు

కార్యకర్తగా మొదలైన ప్రస్థానం..
పట్టణ అధ్యక్షుడిగా సాగిన పయనం..
ఇప్పుడు జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతల వరకు..
పాషా రాజకీయ ప్రయాణంలో మరో మలుపు!



సమస్యల పరిష్కారం కోసం దీక్షలు..

మెట్‌పల్లి: (కోరుట్ల) అక్టోబర్ 1 (ప్రజా కలం ప్రతినిధి)

కాంగ్రెస్ పార్టీని తన ఊపిరిగా భావిస్తూ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకుల్లో మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఒకరు. పార్టీ అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. తాను నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు సాగిన పాషా, కార్యకర్త స్థాయి నుంచి పట్టణ అధ్యక్షుడి వరకు అంచెలంచెలుగా ఎదిగారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయంపై అసంతృప్తితో కొంతకాలం ఇతర పార్టీ వైపు చూసినా.. అది మూడునాళ్ల ముచ్చటగానే ముగిసింది. గుండెల్లో కాంగ్రెస్ భావజాలం ఉండటంతో సుమారు ఇరవై రోజులకే సొంత గూటికి చేరి హస్తం జెండాను భుజాన వేసుకున్నారు.



పార్టీ బలోపేతానికి కృషి..

సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన పాషా.. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్న సమయంలో 2012లో మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తూ ముందుకు సాగారు. యువత ఉద్యోగాలు, రైతులు, ఆర్టీసీ కార్మికులు, విద్యార్థుల సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. అప్పటి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పాలన, పట్టణ అభివృద్ధిపై ప్రశ్నిస్తూ కాంగ్రెస్ పార్టీ తరఫున పలు ఆందోళనలు చేపట్టారు.



అధిష్టానం గుర్తింపు దక్కేనా..?

గతంలో పాషాపై నమ్మకం ఉంచి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానం.. ఆయన సేవలను మరోసారి గుర్తిస్తుందా అన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో సాగుతోంది. పార్టీ కోసం నిరంతరం పనిచేసిన పాషాకు మరింత కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందనే సంకేతాలు వినిపిస్తున్నాయి. పలువురు కాంగ్రెస్ నాయకులు, మంత్రులతో ఆయనకు ఉన్న సాన్నిహిత్యం కూడా ఇందుకు కారణంగా పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావుతో పాషాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల విధేయతతో పనిచేసిన పాషాకు అధిష్టానం తగిన గుర్తింపు ఇస్తే.. పార్టీ బలోపేతానికి మరింతగా సేవలందించే అవకాశం ఉంటుందని ఆయన అనుచరులు అభిప్రాయపడుతున్నారు.



అరెస్టులు.. కేసులు.. అయినా వెనక్కి తగ్గలేదు

బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ, వివిధ ప్రజా సంఘాలు ఇచ్చిన ఆందోళన పిలుపుల్లో పాషా చురుకుగా పాల్గొనేవారు. దీంతో పోలీసుల ముందస్తు అరెస్టుల్లో ఆయన పేరు తరచూ వినిపించేది. అర్ధరాత్రి అరెస్టులు, పోలీస్ స్టేషన్‌లో నిర్బంధం, కేసులు ఎదురైనా ఆయన వెనక్కి తగ్గకుండా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పదేళ్లపాటు ఎన్నో అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీని వీడకుండా పార్టీ కోసం పనిచేశారు.

ప్రలోభాలకు లొంగకుండా..
కాంగ్రెస్‌లో పాషా సుదీర్ఘ ప్రస్థానం

చిన్న చిన్న ప్రలోభాలకు పార్టీలను మారుతున్న నేటి రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ పాషా అరుదైన నాయకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా పార్టీ నిర్ణయాలే శిరోధార్యంగా భావిస్తూ క్రమశిక్షణతో పనిచేస్తూ వస్తున్నారు. ఇతర పార్టీల నుంచి పదవులు, టికెట్ల పేరుతో ప్రలోభాలు ఎదురైనప్పటికీ తాను నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి కాంగ్రెస్‌ను వీడకుండా కొనసాగడం ఆయన రాజకీయ నిబద్ధతకు నిదర్శనంగా అభిమానులు పేర్కొంటున్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తున్నారు. అంచెలంచెలుగా కార్యకర్త స్థాయి నుంచి పట్టణ నాయకుడిగా ఎదిగిన పాషా సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన అభిమానులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా లభించిన ఈ బాధ్యతతో మరింత ఉత్సాహంతో ప్రజలకు, పార్టీకి సేవ చేస్తానని పాషా పేర్కొన్నారు.



పాషా సేవలకు గుర్తింపు..

కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా కొనసాగుతున్న పాషా, ఇతర పార్టీల నుంచి పదవులు, టికెట్లతో ప్రలోభాలకు గురిచేసినా తాను నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి నిలిచారు. ఇతర పార్టీల వైపు మొగ్గు చూపకుండా ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజల పక్షాన నిలుస్తూ వచ్చారు. ఎట్టకేలకు అలస్యమైనా కాంగ్రెస్ పార్టీ ఆయన సేవలను గుర్తించి కీలక పదవి అందజేయడం పట్ల పట్టణ ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు.



కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పాషా

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గజంగి నందయ్య పాషా ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు పాషాకు నియామక ఉత్తర్వులు అందజేశారు. రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే పాషాకు జిల్లా స్థాయి పదవి దక్కడంపై నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వానికి పాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్డు స్థాయి నుంచి తనకు అండగా నిలిచి ఈ నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com